MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com


GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 18 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# పుస్తకాల భారం

- పెరుగుతున్న బడి పుస్తకాల బరువు
- కిలోల కొద్ది బరువును విద్యార్థుల వీపునకు తగిలిస్తున్న వైనం
- విద్యార్థులకు తప్పని తిప్పలు
- బరువుకు మించిన బడి సంచి
- అమలు కానీ నో బ్యాగ్ డే

**సంస్థాన్ నారాయణపురం, జూలై 17( క్రైమ్ మిర్రర్ ):** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఒత్తిడితో కూడిన విద్య బోధనతో విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారు. నూతన విద్యా విధానం ప్రారంభమైన తరుణంలో విద్యార్థులపై మళ్ళీ బ్యాగు భారం మొదలైంది.




4లో





5లో

# పేదింటి బిడ్డకు రాజన్న వైద్యం

- మార్నింగ్ వాక్ లో విషయం తెలుసుకొని, కుటుంబానికి హామీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి.
- మంత్రి పదవితోనే ఫ్లోరోసిస్ మునుగోడు సస్యశ్యామలం..
- అప్పుచేసి వైద్యం చేయించినా ఫలితం శూన్యం.
- కార్యకర్తలను బాధితుడి ఇంటికి పంపి యశోదలో చికిత్స.

2లో



# నిబంధనల ఉల్లంఘనపై కొరడా

జిల్లాలో 1,171 మంది డ్రైవింగ్ లైసెన్స్‌ల సస్పెన్షన్ 6,482 డ్రంకెన్ డ్రైవ్ కేసుల నమోదు

4లో

# స్వయం ఉపాధి పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామీణ స్వయం ఉపాధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ మల్లు రవి
- గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు నైపుణ్యాలు అందించేందుకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు.

# నందినగర్‌లో ఆక్రమణల కూల్చివేత



బంజారాహిల్స్, జూలై 17: బంజారాహిల్స్ రోడ్ నెం 14లోని నందినగర్‌లో ఖరీదైన ప్రభుత్వ స్థలం ఆక్రమణలపై ఎట్టకేలకు షేక్‌పేట మండల రెవెన్యూ అధికారులు స్పందించారు. విశాలమైన నందినగర్ గ్రౌండ్స్‌లో కొంతమంది అధికారపార్టీ నేతలతో పాటు మరికొందరి అండదండలతో లెక్కకుమించి ఆక్రమణలు రావడంతో గత ఏడాది కాలంగా నందినగర్‌కు ఆర్టీసీ బస్సులు సైతం రావడం మానేశాయి. నందినగర్ బస్‌స్టాప్‌లో ఖరీదైన ప్రభుత్వ స్థలం కబ్జాలపై నమస్తే తెలంగాణ ఇటీవల వరుస కథనాలపై షేక్‌పేట మండల సిబ్బంది గురువారం రంగంలోకి దిగారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ జేసీబీల సాయంతో అక్రమణల కూల్చివేత చేపట్టారు. ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన హోటళ్లు, టీస్టాల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను నేలమట్టం చేశారు. దీనితో పాటు ఖాళీ స్థలంలో ఇసుక, ఇటుక వ్యాపారాలు చేస్తుండగా వాటిని ఖాళీ చేయించారు. బస్తీకి చెందిన కొంతమంది నేతలు వీటిని ఏర్పాటు చేయించి వేలల్లో అద్దెలు వసూలు చేసుకుంటున్నారని, మరికొంతమంది ఏకంగా కరెంట్ మీటర్లు సంపాదించి స్థలాన్ని శాశ్వతంగా కబ్జా చేసేందుకు స్కెచ్ వేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలకు కరెంట్ మీటర్లు ఎలా ఇచ్చారో విచారణ చేస్తే ఎన్నో అవకతవకలు బయటపడ్తాయని వారు డిమాండ్ చేశారు. సుమారు 20 దాకా ఆక్రమణలు తొలగించినట్లు అధికారులు తెలిపారు. నందినగర్ గ్రౌండ్స్‌లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే ఇకనుంచి ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ అనితారెడ్డి హెచ్చరించారు. స్థలంలో శిథిలాలను తొలగించిన తర్వాత ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించేలా చూడాలని స్థానికులు కోరారు. అడ్డదిడ్డంగా వచ్చిన ఆక్రమణలను తొలగించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# నిబంధనల ఉల్లంఘనపై కొరడా




ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనదారులపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. మద్యం తాగి అతివేగంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడంతో జిల్లా లో ట్రాఫిక్ పోలీసులు పెద్ద సంఖ్యలో కేసులు నమోదు చేశారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగమే కారణమని పోలీస్, రవాణాశాఖల అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో గత ఏడాదిన్నరగా జిల్లాలో ట్రాఫిక్ పోలీసులు 6,482 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వీటిలో మద్యం తీవ్రత అధికంగా ఉన్న 1,681 మంది వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు రవాణాశాఖకు సిఫారసు చేశారు. మిగతా 4,800 కేసులకు సంబంధించి కోర్టులో విచారించి న్యాయమూర్తి జరిమానా విధించారు. అయితే ట్రాఫిక్ పోలీసులు 1,681 డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దుకు సిఫారసు చేయగా, కేసు తీవ్రత ఆధారంగా 1,171 మంది లైసెన్సులను సస్పెండ్ చేస్తూ ఇటీవల రవాణాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మిగ తా 510 మంది వాహనదారులకు జరిమానాతో సరిపెట్టారు. ఆరునెల ల పాటు తాత్కాలిక సస్పెన్షన్ అమలులో ఉంటుంది. సస్పెన్షన్ గడువులోపు వాహనాలు నడిపిస్తూ పట్టుబడినా, మరోమారు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా శిక్షలు మరింత కఠినతరంగా ఉంటాయని రవాణాశాఖ అధికారులు తెలిపారు.

**జిల్లాలో మూడు ట్రాఫిక్ పోలీసస్టేషన్లు**

జిల్లాలో మూడు ట్రాఫిక్ పోలీసస్టేషన్లు, ఇద్దరు ట్రాఫిక్ ఏసీపీ లు ఉన్నారు. భువనగిరి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీసస్టేషన్ల పరిధిలో నిరంతరం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. సెలవు రోజులో చాలా మంది మద్యం తాగి పట్టుబడుతున్నారని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ మేరకు శని, ఆదివారాలు, ఇతర సెలవు దినాల్లో జాతీయ రహదారులు, పంతంగి, గూడూరు టోల్ గేట్లు, యాదగిరిగుట్టలో డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ తనిఖీల్లో పట్టుబడుతున్న వారిలో మహిళలు కూడా ఉంటున్నారు. మద్యం తీవ్రత ఆధారంగా లైసెన్స్ రద్దు, కోర్టులు, కౌన్సెలింగ్‌కు పోలీసులు సిఫారసు చేస్తున్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్నవారికి కౌన్సెలింగ్ ఇస్తున్నా వాహనదారుల్లో ఆశించిన స్థాయిలో మార్పు రావడంలేదని అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలోని మూడు ట్రాఫిక్ పోలీసస్టేషన్ల పరిధిలో 2024లో 4,317 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి 849 డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దుకు పోలీసులు సిఫారసు చేశారు. అదేవిధంగా 2025లో ఇప్పటివరకు 2,165 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, 812 డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దుకు రవాణాశాఖకు పోలీసులు సిఫారసు చేశారు. అయితే రవాణాశాఖ 2024లో 1,027 లైసెన్స్‌లను, 2025లో ఇప్పటివరకు 144 లైసెన్స్‌లను రద్దు చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.

**డ్రంకెన్ డ్రైవ్‌తోనే ప్రమాదాలు :ప్రభాకర్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ, భువనగిరి**

డ్రంకెన్ డ్రైవ్‌తోనే అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొందరు మద్యం తాగి నియంత్రణ కోల్పోతూ మితిమీరిన వేగంతో వాహనాన్ని నడుపుతుండటంతో జాగ్రత్తగా వస్తున్న ఎదుటి వాహనదారులు వారి తప్పిదం లేకుండానే ప్రమాదాలబారిన పడుతున్నారు. ఈ తరహా దుర్ఘటనలను నివారించేందుకు డ్రంకెన్ డ్రైవ్‌ను పటిష్టంగా నిర్వహిస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సొంతంగా నిర్ణయం తీసుకుంటే అందరికీ క్షేమం.



# జోరు వాన.. నిలిచిన మెట్రో

నగరాన్ని ముంచెత్తిన వానతో మెట్రో సేవలకు అంతరాయం ఏర్పడింది. ఓ వైపు జోరు వాన, మరోవైపు కిక్కిరిసిన జనాలతో స్టేషన్లు నిండిపోయాయి. గురువారం సాయంత్రం 5-40 గంటల నుంచి నగరంలో కురిసిన వానలతో నాగోల్ రాయదుర్గం మార్గంలో మెట్రో రాకపోకలు 15 నిమిషాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇక సాయంత్రం కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలోనే మెట్రో సేవలకు అంతరాయం ఏర్పడటంతో అర గంటకు పైగా ప్రయాణికులు అవస్థలు పడ్డారు. రాయదుర్గం వద్ద మెట్రో ఒక్కసారిగా ఆగిపోవడంతో నాగోలు-రాయదుర్గం మార్గంలో మెట్రో సర్వీసులు ఆలస్యంగా నడిచాయి. మెట్రో సేవలకు అంతరాయం లేకుండా సర్వీసులను అందుబాటులో ఉంచాలని ప్రయాణికులు కోరారు. రాయదుర్గం వద్ద మెట్రో నిలిచిపోవడంతో స్టేషన్లలో ఉన్న రద్దీని కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో షేర్ చేశారు. మెట్రో నిలిచిపోవడంతో సొంత వాహనాలు, ఇతర మార్గాల్లో ఇండ్లకు చేరుకోనేందుకు ఇబ్బంది పడాల్సి వచ్చిందని, అయితే అరగంట తర్వాత మెట్రో సర్వీసులు యథావిధిగా రాకపోకలు సాగాయని మెట్రో వర్గాలు పేర్కొన్నాయి.

# పాలు కావు.. కల్లు

**గుండ్ల పోచంపల్లిలో ఎస్‌వీఎస్ పేరుతో విక్రయం**

పోలీసులకు అనుమానం రాకుండా ఏకంగా పాల ప్యాకెట్ల రూపంలో యథేచ్ఛగా కల్లును విక్రయిస్తున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది. గుండ్లపోచంపల్లి అయోధ్యనగర్ ప్రాంతంలో శంకర్ గౌడ్ అనే వ్యక్తి హోటల్ నిర్వహిస్తున్నాడు. తన హోటల్లో తిను బండరాలతో పాటు ఎస్‌వీఎస్ బ్రాండ్ పేరుతో ఉన్న కల్లు ప్యాకెట్లను కూడా విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు సదరు హోటల్‌పై దాడులు జరిపి, 270 లీటర్ల కల్లు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ ఎస్‌వీఎస్ కల్లు ప్యాకెట్లను ఎక్కడి నుంచి తీసుకువచ్చారని పోలీసులు ప్రశ్నించగా, నిందితుడు సమాధానం ఇవ్వడం లేదని తెలిసింది. దీంతో కేసును తదుపరి విచారణ కోసం మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.



# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవంతం చేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు




**బీబీనగర్,జూలై 17(క్రైమ్ మిర్రర్):** ఈనెల 23, 24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు తెలిపారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయకుండా దాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. గురువారం అన్ని పత్రికలలో ప్రధానంగా వచ్చిన వార్త ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను రెండుసార్లు ఫోటో తీసి ఆన్లైన్లో పంపితేనే కూలీలకు డబ్బులు ఇస్తామని చెప్పడం చాలా దారుణమని అన్నారు. అనేక ప్రాంతాలలో సిగ్నల్ రాక ఇబ్బందులు ఉన్నాయని మరి అలాంటి పరిస్థితులలో కూలీల పరిస్థితి ఏమి కావాలని ప్రశ్నించారు. చట్టంలో ఉన్న ప్రకారం పని చేసిన వారికి వారం వారం డబ్బులు ఇవ్వాలని ఎలాంటి ఆంక్షలు ఉండకూడదని చెప్తుంటే మోడీ మాత్రం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ చట్టానికి కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీకి తూట్లు పొడుస్తున్నాడని విమర్శించారు. ఉపాధి రక్షణ కోసం తీసుకోబోయే కార్యక్రమం గురించి సమావేశంలో చర్చించబోతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 71 కేంద్రాల్లో ఇల్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని లక్ష మందికి పైగా జీవిస్తున్నారని వారందరికీ ఇంటి స్థలం పట్టాయి ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం గుర్తించిన మిగులు భూములు లక్షకు పైగా ఎకరాలు ఉన్నాయని వాటన్నింటినీ భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత చట్టాన్ని అమలు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపర్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను అందించాలని సూచించారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేసి రోజు కూలీ 800కు పైగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ఉపాధి హామీ, ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ మిగులు భూములు, ప్రజా పంపిణీ వ్యవస్థ గురించి చర్చించి ఉద్యమాలను రూపొందిస్తామని తెలియజేశారు. ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.


# అంబేద్కర్ ఆశయాల దిశగా ప్రభుత్వం కృషి

- మంత్రి వివేక్ వెంకటస్వామి
- గుమ్మడిదలలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు
- ఈఎస్ఐ ఆసుపత్రి భవనం, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** అంబేద్కర్ ఆశయాల అనుసరణలో సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపిన మార్గంలోనే ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రతి వర్గ అభివృద్ధి కోసం పథకాలు అమలు చేస్తుందని అన్నారు. అనంతరం మండల నాయకులు మంత్రిని కలిసి మండలంలో ఈఎస్ఐ ఆసుపత్రికి శాశ్వత భవనం, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి అని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. అధికారులతో చర్చించి ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, మాజీ ఎంపీటీసీలు సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, వీరారెడ్డి, మాజీ సర్పంచ్ లు తులసీదాస్, జయశంకర్ గౌడ్ మైనారిటీ సంఘం మండల అధ్యక్షులు హాజార్, నాయకులు ఇప్ప రాంరెడ్డి, మ్యాకల యాదగిరి, శంకర్, గడ్డం, యాదగిరి, ప్రదీప్ రెడ్డి, చంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, రాహుల్ యాదవ్, కుమ్మరి వెంకటేష్, వినోద్, దళిత సంఘం నాయకులు తుడుం శ్రీనివాస్, అన్నారం బిక్షపతి, నీరుడి రమేష్, తేలు నరసింహులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యకూబ్ కు ఘన నివాళులు



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ల కమిషన్ వ్యాపారి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ లతీఫ్ తండ్రి యాకూబ్ దశదిన కర్మ ఖమ్మం కిరాణం అండ్ జాకీర్ మర్చంట్ లో నిర్వహించగా రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారగర్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ ఆత్మ కమిటీ చైర్మన్ చిన్న వెంకటేశ్వర్లు రెంటల ప్రసాద్ సింగు రాజయ్య ఎండి అశ్రీఫ్ భాణాల లక్ష్మణ్ బొమ్మ ఉదయ్ తదితరులు హాజరై యకూబ్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

# మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సహకారంతో

- మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత




**సంస్థాన్ నారాయణపురం, జూలై 17(క్రైమ్ మిర్రర్) యాదాద్రి భువనగిరి జిల్లా:** సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన క్రిష్టం పార్వతమ్మ కొద్దిరోజుల క్రితం మరణించగా నిరుపేద కుటుంబం కావడంతో గురువారం వారి దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సహకారంతో గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మృతురాలి కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,నాయకులు పాశం కృష్ణ,రాసాల వేంకటేష్,గుండమల్ల సతీష్ ,శికిలమెట్ల ప్రభాకర్,ఉప్పల ఆంజనేయులు,చిలువేరు ముత్యాలు,జక్కిడి యాదిరెడ్డి, మందుగుల సాయి కిరణ్ ,చిలువేరు కృష్టయ్య, బోయ కుల సంఘ పెద్దలు బోయిని ఎట్టయ్య, గుజ్జుల మునయ్య, భూపని సంజీవులు, భూపని నరసింహ, భూపని రాములు,భూపని మల్లేష్, క్రిష్టం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి.. కేసు నమోదు

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** ఒక వ్యక్తి, అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన బుధవారం సాయంత్రం, మండలంలోని ఇందుర్తి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, నాంపల్లి మండలం, దామెర గ్రామానికి చెందిన బత్తుల సైదులు అనే వ్యక్తి, ఇందుర్తి గ్రామానికి చెందిన సరిత అనే మహిళా ఇంటి ముందు, పురుగుల మందు తాగి మృతిచెందాడు. ఈ సంఘటనపై మృతుడి బంధువులు, గ్రామస్థులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చనిపోవడానికి గల కచ్చితమైన కారణాలు ఏంటనేది తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మృతుడి తండ్రి బత్తుల నర్సింహ పిర్యాదు మేరకు, మర్రిగూడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. మృతి పట్ల కారణాలపై విచారణ చేస్తున్నామని ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.



# భారీ వరద..మేడిగడ్డ బ్యారేజ్ 85 గేట్లు ఎత్తివేత

- ఎగువన కురుస్తున్న వర్షాలకు పెరిగిన వరద ఉధృతి
- ఉప్పొంగుతున్న వాగు వంకలు..సమీప గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- గోదావరి స్నానాలకు, చేపల వేటకు వెళ్ళొద్దంటున్న అధికారులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:**తెలంగాణ, మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి వరద ఉధృతి పెరిగింది. రికార్డు స్థాయిలో 5,96,400 క్యూసెక్కుల మేర వరద ప్రవాహం వచ్చింది. ఎన్?డీఎస్?ఏ సూచనల మేరకు 85 గేట్లను ఎత్తి ఉంచడంతో దిగువభాగంలోకి ఆ నీరు ప్రవహిస్తోంది.

**జలకళను సంతరించుకున్న త్రివేణి సంగమం**

ఇటీవల కురిసిన వర్షాలకు కాళేశ్వరం త్రివేణి సంగమం జలకళను సంతరించుకుంది. త్రివేణి సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. త్రివేణి సంగమం తీరం వద్ద 8.32 మీటర్లకు పైగా ఎత్తులో మెట్లపై నుంచి వరద కొనసాగుతుంది.

**ఎన్డీఎస్?ఏ సూచనల మేరకు**

బుధవారం సాయంత్రానికి ప్రవాహ ఉధృతి 5,90,080 క్యూసెక్కులకు చేరుకోగా గురువారం ఉదయానికి 3,84,400కు చేరింది. మరింత వరద ప్రవాహం పెరగనుంది. బ్యారేజీలో నీటి నిల్వ చేయవద్దని ఎన్డీఎస్ఏ సూచనల మేరకు 85 గేట్లు ఎత్తే ఉంచడంతో వచ్చిన వరద నీరు వచ్చినట్టుగా దిగువకు చేరుతోంది. ప్రస్తుతానికి నీటిని నిల్వ చేసే పరిస్థితులు లేవు. అన్నారం బ్యారేజీకి




సైతం వరద ప్రవాహం పెరిగింది. పై నుంచి 12,500 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడంతో 66 గేట్లు ఎత్తి ఉండగా అంతే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు.

**పలుచోట్ల దెబ్బతిన్న ఇళ్లు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో జన జీవనం అస్తవ్యస్తమైంది. మహాదేవపూర్, కాటారం, మహ ముత్తారం, మలహర్రావు, పలిమెల మండలాల్లో భారీ వర్షం కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్ల ఇళ్లు దెబ్బతిన్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మహాదేవపూర్, కాటారం, మహ ముత్తారం, మలహర్రావు, పలిమెల, వందల ఎకరాల పత్తి, వరి పంటలు నీట మునిగాయి.

# బాల్యంపై పుస్తకాల భారం..?

**సంస్థాన్ నారాయణపురం, జూలై 17( క్రైమ్ మిర్రర్ ):** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఒత్తిడితో కూడిన విద్య బోధనతో విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారు. నూతన విద్యా విధానం ప్రారంభమైన తరుణంలో విద్యార్థులపై మళ్ళీ బ్యాగు భారం మొదలైంది. ఆడుతూ పాడుతూ చదువుకోవాల్సిన వయసులో పుస్తకాల భారం విద్యార్థులకు శాపంగా మారుతుంది. ఏటా పై చదువుకు వెళ్తుంటే పుస్తకాల సంఖ్య కూడా పెరుగుతుంది. ప్రైవేటు స్కూల్ లలో పిల్లలు బ్యాగు నిండా పుస్తకాలతో నాలుగు ఐదు అంతస్తులు మెట్లు ఎక్కేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఫలితంగా పట్టుమని 15 ఏళ్లు నిండకముందే చాలామంది నడుము. మెడ నొప్పి కండరాల సమస్యతో సతమతమవుతున్నారు. విద్యార్థులకు గుణాత్మక నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలని విద్యాహక్కు చట్టం చెబుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు యాజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదు. పుస్తకాల బరువును తగ్గించాలని 2006లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకొచ్చిన వాటిని అమలు చేయడం లేదు. దీనితో విద్యార్థులు అవస్థలు పడుతూనే ఉన్నారు. మరోవైపు పిల్లలపై పుస్తకాల భారం వలన వారి శారీరక మానసిక ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావం పడుతుంది. పాఠశాల బ్యాగుల బరువు తరగతి గదిలో అవసరమయ్యే పుస్తకాలు, ఇంటి వద్ద చదవాల్సిన హోంవర్క్ పుస్తకాల పరిమాణం అన్ని కలిపి పిల్లల పై అధిక భారాన్ని పెంచుతున్నాయి. అవసరం ఉన్నా లేకున్నా వేలాది రూపాయలు వెచ్చించి కిలోల కొద్దీ బరువును విద్యార్థుల వైపునకు తగిలిస్తున్నారు. పోటీ చదువుల పేరిట అటు తల్లిదండ్రులు ఇటు పాఠశాల యాజమాన్యాలు పిల్లలపై పుస్తకాల భారం మోపుతున్నారు. ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇష్టం వచ్చినట్లు పుస్తకాలు అంటగడుతున్నారు. దీంతో పుస్తకాల అధిక బరువు పిల్లల పాలిట శాపంగా మారుతుంది. పాఠశాలలు పుస్తకాల సంఖ్య తగ్గించాలి అవసరమైన పుస్తకాలు మాత్రమే అందించాలి అనే డిమాండ్లు మాత్రం



వినిపిస్తున్నాయి విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గేదెలా అంటూ ఆయా పాఠశాలల్లో ర్యాక్స్ ఏర్పాటు చేస్తూ పాఠ్యపుస్తకాలు అన్ని పాఠశాలల్లోనే ఉంచుతూ హోంవర్క్ పుస్తకాలు మాత్రమే ఇంటికి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని విద్యావంతులు మేధావులు ప్రజాసంఘాలు నాయకులు కోరుతున్నారు పిల్లలకు పుస్తకాలతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించేలా విద్యాబోధన ఉండాలని ఆ విషయంలో పాఠశాలల, యజమాన్యాలు, అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో

- బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



**సంస్థాన్ నారాయణపురం, జూలై 17(క్రైమ్ మిర్రర్):** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యుల సిఫారసుతో సంస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం గ్రామానికి చెందిన కురుమిద్ద రమాదేవి కి అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నది. వైద్య ఖర్చుల సహాయార్థం రూ. 250000 ఎల్ ఓ సి బాధితురాలకు అందజేశారు. డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రతి పేద కుటుంబానికి భరోసా కల్పించే విధంగా సంక్షేమ సామాజిక పథకాలను అమలుపరచుతూ పేదల జీవితాలలో వెలుగును నింపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కురుమిద్ద గోపాలు,గ్రామ శాఖ అధ్యక్షులు పొట్ట వెంకటేశం గౌడ్,కురుమిద్ద సుధాకర్ కొత్త మారయ్య,గడ్డం రాములు, చిరగోని మహేష్,కురుమిద్ద పెంటయ్య, కొత్త కొమురయ్య, పొట్ట రమేష్, మారగోని నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరచడం జరిగింది.

## తెలంగాణ ఉద్యమకారుడు జిలుగు నర్సింగ్ రావు మృతి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** తెలంగాణ ఉద్యమకారుడు,టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు జిలుగు నర్సింగ్ రావు(48) శుక్రవారం ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేసి నివాళులర్పించారు.



# ఖమ్మం నగర కూరగాయల మార్కెట్ రిటైల్ వ్యాపారస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమ



**ఖమ్మం జూలై 18 (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** స్థానిక కూరగాయల మార్కెట్ లో రిటైల్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు ఐ ఎన్ టి యు సి నగర ఉపాధ్యక్షులు ఎం.డి ఫజల్ ఆధ్వర్యంలోలి నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ఐ ఎన్ టి సి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షత వహరించారు ముఖ్య అతిథులుగా ఏఎంసి ఛైర్మేన్ ,వైస్ చైర్మన్ , యర్రగర్ల హనుమంతరావు ,తల్లాడ రమేష్ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి కమర్తపు మురళి, అష్రీఫ్ మొహమూద్ కార్పొరేటర్ రాపర్తి శరత్ బాణాల లక్ష్మణ్ ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ జిల్లా నాయకులు పాల్వంచ కృష్ణ ,వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఆంజనేయులు మిషన్ భగీరథ అధ్యక్షులు తలారి రాములు తదితరులు పాల్గొన్నారు వచ్చిన ముఖ్య అతిథులకు గజమాలతో సన్మానం చేసి ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ సమస్యలు వారికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటుకు అధికారుల కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన మార్కెట్ కమిటీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.

# ఇద్దరు కానిస్టేబుళ్లకు, హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి.

**పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి -ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ ప్రతినిధిక్రైమ్ మిర్రర్):-** జిల్లాలో పనిచేస్తున్న రాజారాం నాయక్, రవి నాయక్ లకు కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన సందర్భంగా, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, వారికి పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమశిక్షణతో, బాధ్యతగా పనిచేస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ, పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని వారికి సూచించారు. పోలీసు స్టేషన్ కు వచ్చే పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ, సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తూ, తమకు అప్పగించిన విధులను క్రమశిక్షణతో బాధ్యతతో పని చేయాలని, అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందన్నారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్ మాట్లాడుతూ, తనకు వచ్చిన పదోన్నతిపై ఆనందం వ్యక్తం చేస్తూ, తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సంఘం అధ్యక్షుడు జయరాజు తదితరులున్నారు.

# పేదింటి బిడ్డకు రాజన్న వైద్యం





**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన కొద్ది మొత్తానికి తోడు, లక్షల రూపాయలు అప్పులు చేసి చికిత్స చేయించినా బిడ్డ కదలకపాయే మెదలకపాయె ఎవరిని గుర్తుపట్టక పాయె. తమ కష్టం పగోడికి కూడా రావదంటూ, మొక్కని దేవుడు లేడు తలవని దేవత లేదు. మాకు ఎవరు దిక్కు రా దేవుడా అంటూ ఎదురుచూస్తున్న తరుణంలో, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఇచ్చిన భరోసా ఆ కుటుంబానికి కొండంత ధైర్యాన్ని ఇచ్చింది. నీ కొడుకును కార్పొరేట్ ఆసుపత్రిలో చేర్పించి, మెరుగైన చికిత్స అందిస్తానని రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన హామీతో బిడ్డపై ఆశలు మళ్ళీ చిగురించాయి. ఇచ్చిన హామీ ప్రకారం గురువారం యశోద ఆసుపత్రిలో చేర్పించి, చికిత్స అందిస్తున్నారు. ఇక వివరాలలోకి వెళ్తే, మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలోని యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన, చామకూరి తిరుపతయ్య రెండు సంవత్సరాల క్రితం కుటుంబంతో గొడవపడి, ఆవేశంతో పాయిజన్ తీసుకున్నాడు. ఆసుపత్రులో చేర్పించి లక్షల రూపాయలు అప్పులు చేసి చికిత్స అందించినప్పటికీ, బ్రతికాడు కానీ కదలలేదు, మెదలలేదు, ఎవరిని గుర్తుపట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఎదిగిన కొడుకు జీవచ్ఛవంలా ఇంట్లో ఉండడంతో, ఆ తల్లిదండ్రులు అనుభవించిన ఆవేదన అంతాఇంతా కాదనే చెప్పాలి. తల్లిదండ్రులతో పాటు తన భర్త మెరుగైన చికిత్స కోసం, ఉన్న అరఎకరం భూమి అమ్మింది భార్య నర్మద. తనకున్న ఇద్దరు చిన్న పిల్లలతో పాటు జీవచ్ఛవంలా మారిన భర్తకు సేవ చేస్తూ, కూలీ పని చేసుకుంటూ జీవనం వెలదీస్తోంది. జూన్ 27న గ్రామసమస్యలు తెలుసుకోవడానికి, నేరుగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి యరుగండ్లపల్లి గ్రామానికి, మార్నింగ్ వాక్ కి వెళ్లిన, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి, తిరుపతయ్య పడుతున్న ఇబ్బందిని వారి కుటుంబం పడుతున్న, ఆవేదనను స్థానిక నాయకులు తీసుకెళ్లారు. ఆ రోజే తిరుపతయ్య తిరిగి నయం అవ్వడానికి, తనవంతు ప్రయత్నం చేస్తానని, మాట ఇస్తూనే ధైర్యం కోల్పోవద్దని, మీకు నేనున్నానన్నారు రాజగోపాల్ రెడ్డి. ఇచ్చిన మాట ప్రకారం గురువారం హైదరాబాదులోని, యశోద ఆసుపత్రిలో తిరుపతయ్యకు చికిత్స చేయిస్తున్నారు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశంతో, యరుగండ్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిరుపతయ్యను యశోద ఆసుపత్రికి తీసుకెళ్లడంతో చికిత్స ప్రారంభించారు డాక్టర్లు. తిరుపతయ్య తిరిగి కోలుకోవడానికి మానవ ప్రయత్నంగా తనవంతు సహకారం అందిస్తానని, ఇచ్చిన మాట ప్రకారం తిరుపతయ్యకు చికిత్స చేయిస్తుండడంతో, కుటుంబ సభ్యులకు ధైర్యం వచ్చినట్లయింది. రాజన్న చేస్తున్న ప్రజా సేవకు ప్రజలు జేజేలు కొడుతున్నారు. పదవిని సైతం మునుగోడు ప్రజలకోసం, త్యాగం చేసిన చరిత్ర కలిగిన కోమటిరెడ్డికి, మంత్రి పదవి ఇస్తే, ఫ్లోరోసిస్ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ప్రజలు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాజన్న త్యాగాన్ని గుర్తించాలని కోరుతున్నారు.

# బెస్ట్ ఫార్మసిస్ట్ అవార్డు అందుకున్న ఏర్వ వందన నేత

**ప్రజారోగ్యం కోసం సేవలందించిన వందనకు ఘన గౌరవం**






**గండిపేట్: (క్రైమ్ మిర్రర్):** కామినేని హాస్పిటల్ రంగారెడ్డి జిల్లా ఆరోగ్య శాఖ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఐదు డివిజన్లకు చెందిన పలువురు ఆరోగ్య సిబ్బందికి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు అందజేశారు. ఈ అవార్డు గ్రహీతల్లో రాజేంద్రనగర్ డివిజన్ నుండి హాసన్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న ఫార్మసిస్ట్ ఏర్వ వందన కూడా ఉన్నారు. ఆమెను ఫార్మసిస్ట్ క్యాడర్‌లో "బెస్ట్ పెర్ఫార్మర్"గా ఎంపిక చేసి సత్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు (డిహెచ్ఎంఓ) మరియు ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ విజయపూర్ణిమ (డిప్యూటీ డిహెచ్ఎంఓ) వందనకు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మరియు డాక్టర్ విజయపూర్ణిమ మాట్లాడుతూ... ప్రజారోగ్యం కోసం నిబద్ధతతో సేవలందిస్తున్న సిబ్బందిని గుర్తించడమే ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశ్యం. ఫార్మసిస్ట్ వందన ఎంతో పరిశుభ్రతతో, సమయపాలనతో తమ విధులను నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆమె ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు," అని కొనియాడారు. అవార్డు అందుకున్న ఫార్మసిస్ట్ ఏర్వ వందన మాట్లాడుతూ... ఈ అవార్డు నాకు గర్వకారణమైన విషయమే కాకుండా, సేవల పట్ల మరింత బాధ్యతను కలిగించింది. నా కృషిని గుర్తించి గౌరవించిన అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గౌరవాన్ని నా రాజేంద్రనగర్ డివిజన్‌కు అంకితం చేస్తున్నాను,అని అన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్ సేఫ్టీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు**




**కూకట్ పల్లి, జూలై 17 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ మెయిన్ రోడ్ లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్లపై గుంతలను పూడ్చే పనులను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లపై గుంతలను పూడ్చే పనులు చురుకుగా జరుగుతున్నాయి అని, వాహనదారుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసేందుకు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ముఖ్య ప్రదేశాలలో గుంతలు పూడ్చడం, క్యాచ్‌పిట్‌లను రిపేర్ చేయడం, సెంట్రల్ మీడియన్‌లకు చిన్న మరమ్మతులు చేయడం వంటి పనులను వేగవంతం చేస్తున్నామని అన్నారు. ఈ పనులను ఒక వారం రోజులలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, తద్వారా రోడ్లు వాహనదారులకు సురక్షితంగా సౌకర్యవంతంగా మారతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తూ, స్థానిక ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్న జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం సహకారంతో, నాణ్యమైన పదార్థాలతో గుంతలను పూడ్చడం జరుగుతోందని, తద్వారా రోడ్లు దీర్ఘకాలం పాటు మన్నికగా ఉంటాయి అలానే ప్రజలు తమ ప్రాంతంలోని రోడ్ల సమస్యలను జిహెచ్ఎంసి హెల్ప్‌లైన్ నంబర్ 155304 లేదా "మై జిహెచ్ఎంసి" యాప్ ద్వారా నమోదు చేయవచ్చు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, దేవి సిబ్బంది, డివిజన్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతిక వైభవ ప్రతీక

**అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జూలై 17 (క్రైమ్ మిర్రర్) :** ఆషాడమాస బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని మూసాపేట్ లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం కమిటీల ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఆలయ చైర్మన్ ఆర్కె ఎల్లేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం దేశంలోనే మనదైన ప్రత్యేకత అని అన్నారు. బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందడం వందల ఏండ్ల నుండి వస్తున్న సంస్కృతిక సంప్రదాయ పరంపర భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు జోజోమ్మ, ఐఎన్ టియూసి అధ్యక్షులు నరసింహ యాదవ్, తూము మనోజ్, తూము శైలేష్, రాము, టీంకు, తోట రాజు, సప్పిడి భాస్కర్, మల్లేష్ యాదవ్, సప్పిడి వినీత్, కర్రెమ్మ, సప్పిడి జగన్, వినోద్, సంతోష్, అఖిలేష్, శ్రీను, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగ

**టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**





**కూకట్ పల్లి, జూలై 17 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగ జరుపుకుంటున్నామని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బోనాల జాతర సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం లోని పలు డివిజన్లో బోనాల ఉత్సవాలకు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా బండి రమేష్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు, టెంపుల్ కమిటీ చైర్మన్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్, మహిళ నాయకురాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శేరి సతీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

**ముఖ్య అతిథి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, జూలై 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో విశ్వాసపాత్ర నాయకుడిగా, ప్రజల నమ్మకాన్ని చూరగొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ పట్టణ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కెపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. సుదీర్ఘకాలంగా పార్టీ మారకుండా కాంగ్రెస్ పట్ల నిబద్ధతతో నిలిచిన నాయకుడిగా సతీష్ రెడ్డి, పి.జె.ఆర్ శిష్యరికంలో రాజకీయ అనుభవాన్ని ఆర్జించి, ప్రజల సమస్యల పరిష్కారంలో విశేష పాత్ర పోషిస్తున్నారు. ఆయన పుట్టినరోజును సేవా దినంగా మార్చుకోవడం నాయకుడిగా ఆయన ప్రత్యేకతను ప్రతిబింబిస్తోందని తెలిపారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్**

**కుత్బుల్లాపూర్, జూలై 17 (క్రైమ్ మిర్రర్) :** లయన్స్ క్లబ్ బాలానగర్ వారి కంటి పరీక్షా కేంద్రము జగద్గిరిగుట్టలో ఎవెన్యూ దయాగ్నస్టిక్స్ క్లినిక్స్ లో కంటి పరీక్ష కేంద్రాన్ని లయన్స్ కంటి హాస్పిటల్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విజన్ సెంటర్ని లయన్స్ క్లబ్ బాలానగర్ చైర్మన్ సాంబశివరావు, జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కె.జగన్, పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.చంద్రా రెడ్డి, ఆనంద్ తెట్టెబావితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఉన్న నిరుపేద మధ్యతరగతి వారికి అందుబాటులో కంటి పరీక్ష కేంద్రాన్ని కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరి వినియోగించుకోవాలని ఎవెన్యూ ప్రతినిధి టి.దినమణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్ ఆంటోనీ స్కూల్ ప్రిన్సిపల్ జీవన్ ప్రసాద్, సిహెచ్. మాణిక్యం, భగవంత్ రెడ్డి, ప్రభాకర్, ప్రసాద్, విఘ్నేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎవెన్యూ దయాగ్నస్టిక్స్ క్లినిక్స్, పాపిరెడ్డి నగర్ కమాన్, ఆగ్రా స్వీట్ హౌస్ ప్రక్కన, సంజయ్ గాంధీ నగర్ తదితులు పాల్గొన్నారు.






## ఫ్యాషన్ స్టోర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జులై 17 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సాండీ ఫ్యాషన్స్ మెన్స్ వేర్, మరియు సాండి స్పోర్ట్స్ ను ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జగద్గిరిగుట్ట సిఐ నరసింహా తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్టోర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న ఫ్యాషన్ స్టోర్ మంచి బిజినెస్ జరుపుకొని దినదిన అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనీల్ రెడ్డి, వెంకట్ నాయక్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, ఆదర్శ్, మహేష్, ఆకాష్, శివప్రసాద్ కుంచెల, వల్లేపు మోసెస్, అజయ్, శివ గంగాధర్, రంజిత్, పుష్పందర్, చక్రి, నాని, మైపాల్ రెడ్డి, మనోజ్, శ్రీకాంత్, జయంత్, చిన్న, జోయల్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లిని దర్శించుకున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, జులై 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి మూసాపేట్ లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా బోనాల జాతర కు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గురువారం బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షలకు పాత్రులైన తెలంగాణ రాష్ట్ర కార్మికులు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- 2వ వార్డులో మార్నింగ్ వాక్ చేసి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే
- కాంగ్రెస్ పార్టీ అంటేనే వెనకబడిన ప్రాంతాలు, గల్లీల అభివృద్ధిని కోరుకునేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తిజిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేశారు. వార్డులోని ప్రజలతో కలివిడిగా తిరుగుతూ వారి యోగక్షేమాలు, వార్డులోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 19 నెలల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం, రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు. గతంలో కొన్ని బిల్డింగ్స్ కట్టి అదే అభివృద్ధి అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, ప్రజలు మాత్రం కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా మౌలిక వసతులు కూడా గత ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, దాదాపు లక్ష యాభై వేల ప్రైవేటు ఉద్యోగాల నియామకాలు చేశామని, ఒక ప్రణాళికబద్ధంగా నియామకాలు చేయడం వల్ల ఒక్క పొరపాటు కూడా జరగలేదని అన్నారు. పైరవీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తావు లేదన్నారు. మార్నింగ్ వాక్ చేయడం అంటేనే ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని



వాటిని పరిష్కరించడం అని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి, మధుసూదన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బొంబాయి మన్నెంకొండ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**ప్రకాశం, జూలై 17(క్రైమ్ మిర్రర్):** గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ఏబీఎం పాలెం లో నివాసముండే కటికల సైమన్ నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. సైమన్ కుటుంబం చాలా పేద కుటుంబం కూలి పనులకు వెళ్తే కానీ ఇల్లు గడవదు. దీంతో వారి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది ప్రస్తుతం కుటుంబ సభ్యులు సైమన్ అంత్యక్రియలు పూర్తిచేసేందుకు ఆర్థిక వనరులు లేక అవస్థలు పడుతున్నారు. దయ కలిగిన దాతలు మా కుటుంబాన్ని ఆదుకొని తోచిన ఆర్థిక సహాయాన్ని అందించాలని సైమన్ కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో వేడుకుంటున్నారు. అన్న విషయాన్ని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అభిమాని మల్లెబోయిన వినోద్ కుమార్ సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకుని అంత్యక్రియలను మొత్తం నేను నిర్వహిస్తాను అని చెప్పి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబసభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేస్తాను అని ముందుకు వచ్చారు అలాగే అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, కోశాధికారి



పి.సుధాకర్ యాదవ్ ద్వారా ?3000 రూపాయలు టోటల్ గా ఎనిమిదివేల రూపాయలును బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భారత చైతన్య యువజన పార్టీ గిద్దలూరు నియోకవర్గ సమన్వయ కర్త కమ్మనేతుల విజయరామరాజు నగదును అందచేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు అందరికీ సైమన్ కుటుంబ సభ్యులు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి సి వై పార్టీ కార్యకర్తలు వెంకటేష్ , రామకృష్ణ ,హరికృష్ణ, వెంకీ, రవి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున కాలనీలో రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**కూకట్ పల్లి, జులై 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల నాగార్జున కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. 17 లక్షల వ్యయంతో నాగార్జున కాలనీలో రోడ్డు పనులను స్థానికుల స్థానిక ప్రజలతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ నాగార్జున కాలనీ లోతట్టు ప్రాంతం కాబట్టి రోడ్ ఎత్తు పెంచుట కొరకు 17 లక్షల నిధులతో రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, ఈ రోడ్డు వేయడం వల్ల ముంపు సమస్య దాదాపు పరిష్కరించబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు



సలావుద్దీన్, రహాన్ ఖాన్, అస్లాం, సత్యనారాయణ యాదవ్ సతీష్, షఫీ, మాణిక్ గుప్తా, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం

షేక్ జహంగీర్

మాజీ వక్స్ఆస్తుల రక్షణ,కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పాలన చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వనికి స్థానిక సంస్థల ఎన్నికల్లో చేదు అనుభవం తప్పదు అని అన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంతో విసిగిపోయారు ఒకవైపు పెన్షన్ దారులకు 4000 పెన్షన్ ఇస్తామని చెప్పి కేవలం పాత పెన్షన్ కి పరిమితం చేసి అలాగే కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామని చెప్పి మహిళలకు స్కూటీలు ఇస్తామని చెప్పి కల్యాణ లక్ష్మి లో తులం బంగారు ఇస్తామని చెప్పి మా లక్ష్మి పథకం ద్వారా 2500 పేద మహిళలకు అందజేస్తామని చెప్పి విద్యార్థులకు స్కాలర్షిప్పు పెండింగ్లో పెట్టి ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు ఇచ్చిన 420 హామీలను తుంగలో తొక్కి ఈరోజు కేవలం ఎమ్మెల్యేలు మంత్రులు హెలికాప్టర్లలో తిరుగుతూ అధికారం అనుభవిస్తున్నారు. ప్రజలలో ఏ వర్గానికి చెందిన ప్రజలు కూడా ఆనందంగా లేరు అని అన్నారు.రియల్ ఎస్టేట్ రంగం గతంలో రాష్ట్రంలో ఈ ప్రభుత్వం వచ్చాక రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారి కుప్పకూలి లేలేని పరిస్థితిలో ఉంది దీని మూలంగా ఇట్టి వ్యాపారం పై ఆధారపడ్డ వ్యాపారస్తులు మధ్యవర్తులు మరియు ఇంటి నిర్మాణాలకు సంబంధించినకార్మిక వర్గం పని లేక ఉపాధి లేక విలవిలలాడుతున్నారు అలాగే స్కాలర్షిప్పు పెండింగ్లో ఉండి విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు ఈ మధ్యకాలం మనం కొన్ని మైనార్టీ పాఠశాలలను పరిశీలిస్తే కిరాయి చెల్లించినందున యజమానులు తాళాలు వేసిన సంఘటనలు కూడా చూసాం ఈ రాష్ట్రంలో సామాన్యులు జీవించలేని పరిస్థితి ఏర్పడింది గతంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు ఉత్తర భారత దేశ రాష్ట్రాల నుండి ప్రజలు ఇక్కడికి వలసగా వచ్చి లక్షల మంది జీవనోపాధి పొందేవారు కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందుకు మన దురదృష్టం ఈరోజు మన రాష్ట్రానికి సంబంధించిన కార్మిక వర్గాలకు చేతిలో ఎలాంటి పని లేకుండా పోయింది కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అధికారంలో రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాల హామీలను ప్రజలకిచ్చి ఈరోజు ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న మోసాన్ని ప్రజలు గ్రహించారు కాబట్టి రేపు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయం అని అన్నారు గతంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ హయాంలో సుభిక్షమైన పాలన ఉండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించేవారు ఈరోజు ప్రజలు తిరిగి మళ్లీ బిఆర్ఎస్ పార్టీ ఉంటే బాగుండేది అంటూ వారు తమ బాధను చెప్పుకుంటున్నారు. అటు రాష్ట్రంలో కేసీఆర్ ఇటు వనపర్తి లో నిరంజన్ రెడ్డి ఉండి ఉంటే అటు రాష్ట్రం ఇటు వనపర్తి నియోజకవర్గ జెట్ స్పీడ్ తో అభివృద్ధి ఉండేది అని అన్నారు

కావున రేపు రాబోయే రోజు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని జడ్పిటిసి మరియు ఎంపీటీసీ స్థానాలలో కెసిఆర్ నాయకత్వంలో మరియు వనపర్తి లో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో విజయంతో కాంగ్రెస్ పార్టీని క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని అన్నారు...

# స్వయం ఉపాధి పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సమీపంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (రెస్టె) ను నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ గ్రామీణ యువతకు నైపుణ్యాలు అందించేందుకు రూరల్ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ సంస్థల పాత్ర కీలకం అని పేర్కొన్నారు. స్వయం ఉపాధి కోసం వచ్చేవారికి వేగంగా శిక్షణ కల్పించి ఉపాధి మార్గం చూపించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో యువతకు నైపుణ్యవంతమైన శిక్షణలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోంది అని తెలిపారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కేంద్రాల ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరిగి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి వారికి స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. వనపర్తి లోని మొట్టమొదటి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం నెలకొలుపుతున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ సహకారంతోనే ఇంత వేగంగా ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరావు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఎల్డి ఎం శివకుమార్, సాయి ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, శిక్షణ సంస్థ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



**ప్రకాశం, జూలై 17(క్రైమ్ మిర్రర్):** గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ఏబీఎం పాలెం లో నివాసముండే కటికల సైమన్ నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. సైమన్ కుటుంబం చాలా పేద కుటుంబం కూలి పనులకు వెళ్తే కానీ ఇల్లు గడవదు. దీంతో వారి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది ప్రస్తుతం కుటుంబ సభ్యులు సైమన్ అంతక్రియలు పూర్తిచేసేందుకు ఆర్థిక వనరులు లేక అవస్థలు పడుతున్నారు. దయ కలిగిన దాతలు మా కుటుంబాన్ని ఆదుకొని తోచిన ఆర్థిక సహాయాన్ని అందించాలని సైమన్ కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో వేడుకుంటున్నారు. అన్న విషయాన్ని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అభిమాని మల్లెబోయిన వినోద్ కుమార్ సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకుని అంత్యక్రియలను మొత్తం నేను నిర్వహిస్తాను అని చెప్పి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబసభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేస్తాను అని ముందుకు వచ్చారు అలాగే అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, కోశాధికారి పి.సుధాకర్ యాదవ్ ద్వారా ?3000 రూపాయలు టోటల్ గా ఎనిమిదివేల రూపాయలును బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భారత చైతన్య యువజన పార్టీ గిద్దలూరు నియోకవర్గ సమన్వయ కర్త కమ్మనేతుల విజయరామరాజు నగదును అందచేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు అందరికీ సైమన్ కుటుంబ సభ్యులు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి సి వై పార్టీ కార్యకర్తలు వెంకటేష్ , రామకృష్ణ ,హరికృష్ణ, వెంకీ, రవి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోరింటాకు ఉత్సవాలు

గ్రీన్ గ్రో ఉన్నత పాఠశాలలో

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు కలిసి తమ చేతికి ప్రకృతి సిద్ధంగా వచ్చిన గోరింటాకు ను అలంకరించుకున్నారు ఉపాధ్యాయులు గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ ఆషాడమాసంలో మాసం లో గోరింటాకు పెట్టుకోవడం వల్ల వర్షాకాలంలో వచ్చే అనారోగ్యాలు గోరింటాకు ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు అని, ఆయుర్వేద శాస్త్రంలో గోరింటాకు ఎంతో విశిష్టత ఉందని, దీనివల్ల మానవ శరీరంలో ఉన్నటువంటి వేడిని, అనారోగ్య సమస్యలను మరియు రక్తప్రసరణ వంటి వాటిని గోరింటాకు ఉపయోగపడుతుందని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

